స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు

జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్ రైతు

సంపుటి : 79 సంచిక 32 8-8-2008 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

స్మైల్ సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాల
ఆర్.టి.సి బస్టాండ్ దగ్గర, రమేష్‌రెడ్డి నగర్, నెల్లూరు - 524003.
కేవలం ఒకే ఒక్క రోజులో స్మైల్ డిజైనింగ్
ఒక్క రోజులో ఫిక్స్‌డ్ పళ్ళు అమర్చుట
ఒక్కరోజులో Teeth Whitening
ఒక్కరోజులో పళ్ళ సెట్టు అమర్చుట
Ph: 0861 : 2330949, 2344693, 9246434447

PIT STOP
ULTIMATE IN CAR ACCESSORIES

## మంత్రివర్గ విస్తరణ లేదు

### తేల్చి చెప్పిన సీఎం

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ ఇక జరగదు. ఎన్నికల తర్వాత మళ్లీ కాంగ్రెస్ గెలిస్తేనే కొత్తవారికి మంత్రిపదవులు. లేకుంటే లేదు. ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి ఈ విషయాన్ని తేటతెల్లంగా చెప్పేశారు. తన ఆంతరంగికులైన వట్టి వసంత్‌కుమార్, నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులు ఒక బృందంగా ముఖ్యమంత్రిని కలిశారు. మంత్రివర్గ విస్తరణ వుంటుందా, వుండదా; మేము పదవుల మీద ఆశ పెట్టుకోవచ్చా, మానుకోవాలా అని అడిగారు. వారికాయన చెప్పిన సమాధానం, మంత్రివర్గ విస్తరణ మీద ఎటువంటి ఆశలూ పెంచుకోవద్దని.



అందుకాయన సుదీర్ఘ వివరణ ఇచ్చారు. రాష్ట్రంలో దాదాపుగా ఎన్నికల వాతావరణం వచ్చేసింది. అన్ని రాజకీయపక్షాలూ అందుకు సన్నాహాలు చేసుకొంటున్నాయి. కాంగ్రెస్ పరంగా గతంలో ఎప్పుడూ లేనంత ప్రశాంత వాతావరణం వుంది. తెలంగాణా సమస్య చల్లారి పోయింది. ఉప్పునూతల పురుషోత్తమరెడ్డి వంటి వారు రాజీపడి పోయారు. వి.హనుమంతరావు నోరు మూసేశాడు. ప్రభుత్వం మీద కానీ, పార్టీ గురించి కానీ చిన్నపాటి అలికిడి సృష్టించే వారు కూడా లేరు. ఎమ్మెల్యేలంతా అణిగిమణిగి పడివున్నారు. ఎవరిలోనూ అసంతృప్తులు లేవు. ఇంత ప్రశాంత వాతావరణంలో గతంలో ఎప్పుడూ ఎన్నికలకు వెళ్లలేదు కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు మంత్రివర్గం

కొరవ 14వ పేజీలో

## డిఎస్ చేతులు కట్టేస్తారా?

పిసిసిని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి, తన ముద్ర పడేట్లు చేసుకోవాలని చూస్తున్న డి.శ్రీనివాస్ ప్రయత్నాలకు దిగ్విజయంగా గండి కొట్టబోతున్నాడు ముఖ్యమంత్రి వైఎస్. ప్రభుత్వం మీద ముఖ్యమంత్రికి పట్టు వున్నట్లే, పార్టీ మీద తనకు అదుపు కావాలన్నది డిఎస్ అభిలాష. బిసిలకు ప్రాధాన్యత పేరిట, పెద్ద ఎత్తున తన వారిని నియమించుకోవాలని చూస్తున్నాడాయన. అయితే ఇది వైఎస్‌కు ఇష్టం లేదు. ఎన్నికల సమయంలో పార్టీ పదవుల పంపకం వివాదాస్పదం కావడం ఎంత మాత్రం మంచిది కాదని భావిస్తున్నారు వైఎస్. అయితే ఆయన మాట డిఎస్ విన్పించుకోవడం లేదు. ఇక మాటలతో పని జరిగేట్లు లేదని గ్రహించిన వైఎస్, తన ఆంతరంగిక సలహాదారుడు కెవిపి రామచంద్రరావును ఢిల్లీ విమానం ఎక్కించారు. వీరప్ప మొయిలీ, అహ్మద్ పటేల్‌ల ద్వారా గట్టిగా చెప్పించి డిఎస్ చేతులు కట్టి పడేయడం కెవిపి ఢిల్లీ

కొరవ 14వ పేజీలో

## చిరంజీవి గతాన్ని తవ్వుతున్నారు

### ఈ పనిలో బిజీగా ఐజి అరవిందరావు

చిరంజీవి రాజకీయ పార్టీ ప్రభావాన్ని నిర్వీర్యం చేయడానికి పకడ్బందీ వ్యూహం రచిస్తున్నది కాంగ్రెస్ పార్టీ. ఆయన్ను ప్రజలలో పలచన చేసి, మాటకు విలువ లేకుండా చేయాలన్నది ఈ వ్యూహం లక్ష్యం. అందుకోసం చిరంజీవి వ్యాపారాలు, వ్యక్తిగత జీవితాలకు సంబంధించిన సమాచారమంతటినీ సేకరించమని ఇంటెలిజెన్స్ వర్గాలను పురమాయించారు. ఇంటెలిజెన్స్ ఐజి అరవిందరావు ఇప్పుడు నక్సలైట్ల కంటే, చిరంజీవి సమాచారానికే ప్రాధాన్యత ఇస్తున్నారని పోలీసు అధికారులు గుసగుస లాడుతున్నారు. నోటి జిల గల మంత్రిగా పేరు పడిన మారెప్పకు ఈ సమాచార సేకరణను పర్యవేక్షించే బాధ్యత అప్పచెప్పాడట ముఖ్యమంత్రి. దానితో ఆయన రీసెర్చ్ స్కాలర్ కంటే శ్రద్ధగా పరిశోధన చేస్తున్నాడు.

చిరంజీవి బ్లడ్ బ్యాంక్ వ్యవహారాలు, ఆయన కుటుంబంలో వివాదాలలో చిక్కుకున్న వివాహ సంబంధాలు ఈ సమాచారంలో ముఖ్యమైనవి. గతంలో తన కుమార్తెకు ఒక సినీ నటుడితో నిశ్చితార్థం చేసి, ఆ తర్వాత రద్దు చేసిన ఉదంతంపై నిశిత పరిశీలన జరుగుతున్నది. ఆ నిశ్చితార్థం రద్దు కావడానికి కారణం, ఆ పెండ్లి కుమా



రుడు బలహీనవర్గాలకు చెందిన వాడు కావడమే అని; చిరంజీవికి బిసిలన్నా, దళితులన్నా ద్వేషమని, అందువల్లనే ఆ పెండ్లి సంబంధం రద్దు చేశారని ప్రజలలో ప్రచారం చేయడానికి ఆధారాలు

కొరవ 14వ పేజీలో

ఆహ్వానము
50 సం॥ల అపూర్వ అనుభవంతో యువతరపు ఆలోచనలతో
ఖాతాదారుల, శ్రేయోభిలాషుల ఆశీస్సులతో
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోనే
అతి పెద్ద పట్టుచీరల విభాగం
మరియు
ఫ్యాన్సీ, వర్క్ శారీస్, డ్రస్ మెటీరియల్స్
విస్తృత విభాగాల
ప్రారంభోత్సవము
ముఖ్యఅతిథులు
శ్రీ ఆనం వివేకానందరెడ్డి, M.L.A గారు
శ్రీ. 8-8-2008 శుక్రవారం
ఈ విభాగంలో డిజైనర్ పట్టుచీరలు, పట్టుచీరలపై మగ్గం వర్క్ పట్టుపావడలు,
డ్రస్ మెటీరియల్స్, గాగ్రాస్, లాంగ్ స్కర్ట్స్, టాప్స్, రెడీమేడ్ సల్వార్ సూట్స్ లభించును.
సింథటిక్ శారీస్, ఫ్యాన్సీ శారీస్,
వర్క్ శారీస్, హ్యాండ్ లూమ్ శారీస్
అన్ని కంపెనీల మరియు యింపోర్టెడ్ సూటింగ్స్, షర్టింగ్స్,
మ్యాచింగ్స్, బ్యూటీ‌కేర్ అయిటమ్స్
ప్రత్యేక విభాగంలో మార్కెట్ కన్నా 40% తగ్గింపు ధరలలో లభించును.
100% WHOLESALE Rates
న్యూ రాజ్యలక్ష్మి హాల్ A/c
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాలో అతి పెద్ద వస్త్ర ప్రపంచం

GEETHANJALI INSTITUTE OF SCIENCE & TECHNOLOGY (GIST)
(Under Ushodaya Educational Society)
Approved by A.I.C.T.E. and Affiliated to JNTU - Hyderabad
3rd Mile, Bombay Highway Road, Gangavaram (Village), Kovur (Mandal),
Sri Potti Sriramulu Nellore Dist. Andhra Pradesh.
Office : (08622) 224779, 224780, 224781, 210088. Fax : 224778
E-mail : ushodayanlr@yahoo.com. Website : www.ushodaya.org.in
COUNSELLING CODE : GTNN
COURESES OFFERED : ECE, CSE, IT& EEE
- Very Near to Nellore Railway Station-Hardly 6 K.M.
- Excellent Hostel Facilities for Girls.
- Convenient Transport (Bus) Facilities.
- Highly Qualified Faculty and Proper guidance from VITS, Kavali.
Contact for Management Quota (NRI) SEATS
98481 44968, 99124 45945, 99124 45845, 99513 30251

# రంగు రంగుల ఛత్రాలు!





కారుమబ్బులు కమ్ముకవచ్చి... చిటపట చినుకులు పడుతూ వుంటే ఆ చిరు జల్లుల్లో తడుస్తుంటే పొందే అనుభూతి మాటల్లో చెప్పలేనిది. నిన్న మొన్నటి వరకు మండువేసవితో అల్లాడిపోయిన ప్రజలకు వర్షం పడుతుండడంతో కొంత వూరట నిచ్చినట్లయింది. చిరుజల్లులు కురుస్తుంటే ఆ చినుకుల్లో తడుస్తూ ప్రతిఒక్కరూ ఎంతో హాయిని పొందుతారు. చిన్నపిల్లల సంగతి అయితే చెప్పనక్కరలేదు. పెద్దలు వద్దు వద్దు అని వారిస్తున్నా వానల్లో తడిసేందుకు పరుగులు పెడుతూ వుంటారు. వయస్సుతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరూ వానలో తడిసేందుకు ఇష్టపడతారు. వర్షంలో తడవడం వల్ల కలిగే అనుభూతి, ఆహ్లాదం ఎలా వున్నా ఆరోగ్యపరంగా చూస్తే వర్షంలో తడవడం వల్ల లేనిపోని ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతాయనేది అందరికీ తెలిసిన సంగతే. వానాకాలంలో కురిసే చినుకుల నుంచి రక్షణ పొందేందుకు గొడుగులు ఎంతగానో వుపయోగపడతాయనే విషయమై ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. మామూలుగా గొడుగు అనగానే వంకీ కర్ర, నల్లగుడ్డతో తయారైన ఛత్రమే మనకు గుర్తుకు వస్తుంది. కాలంతోపాటు అన్ని వస్తువులు తయారీలో మార్పులు చోటుచేసుకొన్నట్లే గొడుగుల తయారీలోనూ నూతన మార్పులు సంతరించుకొన్నాయి. మొదట మొదటగా వస్తున్న నల్ల గొడుగుల స్థానంలో నేటి యువతకు, ముఖ్యంగా మహిళాలోకాన్ని దృష్టిలో వుంచుకొని అనేక రకాల డిజైన్లలో రంగు రంగుల గొడుగులను తయారు చేసి అందిస్తున్నారు ఉత్పత్తిదారులు. వంకీ కర్రతో దొరికే పెద్ద గొడుగులు వాడకం పాతబడిపోయి నేటి ట్రెండ్‌కు తగినట్లు, వినియోగదారుల అభిరుచికి తగినట్లుగా గొడుగులు తయారౌతున్నాయి. పెద్ద గొడుగుల స్థానంలో డబుల్ ఫోల్డింగ్, ట్రిబుల్ ఫోల్డింగ్ గొడుగులు సులభంగా హ్యాండ్‌బ్యాగ్‌లో ఇమిడిపోయేలా వున్నాయి. సాధారణ డిజైన్లస్థానంలో నేటి యువత మెచ్చే నచ్చేలా బొమ్మలు, కార్టూన్లు, పువ్వులు తదితర డిజైన్లలో చూడగానే ఆకట్టుకొనేలా కొంగొత్త మోడల్స్ గొడుగులు మార్కెట్‌ల్లోకి వచ్చివున్నాయి.





# సీటు కవర్లతో సింగారం

ఏ వస్తువైనా, గృహమైనా, వాహనమైనా, మరే ఇతర సామగ్రి అయినా వాటిని కొనుగోలు చేయడం అనేది మొదటి మెట్టు అయితే వాటికి అదనపు హంగులు



చేకూర్చడం అన్నది రెండవ అంకం. మనుషులు తమ అందాన్ని మెరుగు పరుచుకొనేందుకు, ద్విగుణీకృతం చేసుకొనేందుకు వివిధ రకాల పద్ధతులను ఆశ్రయించినట్లే వస్తువులు, వాహనాలకు అదనపు సొబగులు అద్ది వాటిని అందంగా, పలువుర్ని ఆకట్టుకొనేలా చేసేందుకు ఎంతటి ఖర్చు అయినా వెనుకాడకుండా ఆయా యజమానులు భరిస్తుంటారు. ముఖ్యంగా వాహనాలు, వస్తు సామగ్రి విషయం ప్రక్కన పెడితే అటు అమ్మకాలు, ఇటు కొనుగోళ్లలో ద్విచక్ర వాహనాలదే మొదటి స్థానం. రోజు రోజుకు ద్విచక్ర వాహనాల వినియోగం పెరుగుతూందే తప్ప తరగడం లేదు. ఈ ద్విచక్ర వాహనాలను కంపెనీ నుంచి డెలివరీ చేసుకొన్న తరువాత వాటికి అదనపు హంగులు సమకూర్చడంలో ఆయా వాహనాల యజమానులు తలమునకలై వుండడం చూస్తుంటాం. దీనిలో చెప్పుకోదగ్గవి ఆయా వాహనాలకు వేసే సీట్‌కవర్లు, హ్యాండ్‌గ్రిప్స్. ఒక్కొక్కరిది ఒక్కో స్టైల్. లోకో భిన్న రుచి అన్న చందంగా ఒక్కొక్కరు ఒక్కో అభిరుచిని కల్గివుంటారు. వారు తమ తమ అభిరుచులకు అనుగుణంగా వాహనాలను వివిధ మోడళ్లలో రూపుదిద్దుకొనేలా ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తుంటారు. దీనిలో ప్రధానపాత్ర సీట్ కవర్లు తయారు చేసేవారిదేనని చెప్పాలి. వాహనం రంగు, మోడల్‌కు అనుగుణంగా సీట్ కవర్లను రెక్జిన్, లెదర్ షీట్లను వుపయోగించి రకరకాల డిజైన్లు వుండేలా వీటిని రూపొందిస్తుంటారు. ఈ సీట్ కవర్ల తయారీని వృత్తిగా చేసుకొని నెల్లూరు నగరంలో వందల మంది తమ కుటుంబాలను పోషించుకొంటున్నారు. వీటి వినియోగం పెరగడంతో గతంలో కంటే నేడు సీటు కవర్ల తయారీ వల్ల లభించే ఆదాయం పెరిగిందని చెప్పున్నారు ఆయా వృత్తిదారులు.

# చిన్న పిల్లల కోసం ప్రత్యేక చీరలు





భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు చిహ్నం చీర. చీర కట్టులోనే భారతీయత ఉట్టిపడుతుంది. ప్రపంచదేశాలలో ఏ డ్రస్సులకూ లేని గుర్తింపు, గౌరవం చీరకు వుందంటే అతిశయోక్తి కాదు. అంతటి క్రేజ్, డిమాండు భారతీయ వస్త్రాలకు ముఖ్యంగా చీరకు వుంది. ఫ్యాషన్ రంగంలో ఎన్ని కొత్త మోడల్స్‌లో దుస్తులు వచ్చినా, ఫ్యాషన్ డిజైనర్లు కొత్త రకం డిజైన్లతో దుస్తులకు రూపకల్పన చేసినా అవన్నీ చీర ముందు దిగదుడుపే అనేది అందరూ చెప్పే మాటే. ప్రఖ్యాత మోడళ్లు, డిజైనర్లు చీరను కట్టుకోవడం ద్వారానే అందం ద్విగుణీకృతం అవుతుందని చెప్తుంటారు. అలాంటి చీరలను కట్టుకొనేందుకు మహిళలు మక్కువ చూపుతుంటారు. నేటి ఫ్యాషన్ ట్రెండ్‌కు తగినట్లు జీన్స్‌ప్యాంట్లు, టి షర్టులు, మిడ్డీలు, స్కర్టులు ధరించే యువతులు సైతం ప్రత్యేక సందర్భాలలో సంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నమైన చీరను కట్టుకొనేందుకే ఇష్టపడుతారు. అలాంటి చీరల్లో ఇప్పుడు చిన్న పిల్లలకు సైతం రెడీమేడ్‌వి వచ్చివున్నాయి. సాధారణంగా మహిళలు, పెద్దలు ఎవరైనా తమ పిల్లలకు కొత్త కొత్త డ్రస్సులు వేసి ముస్తాబు చేసేందుకు ముచ్చట పడుతుంటారు. చిన్న వయస్సులోనే పెద్దలు ధరించే దుస్తులను వారికి వేసి తమ ఇష్టాన్ని, మోజును తీర్చుకొంటుంటారు. చిన్న పిల్లలకు చీరలను, మగవారు వేసుకొనే ప్యాంటు, షర్టులను వేస్తుంటారు. తల్లిదండ్రుల అభిరుచులు, అభిప్రాయాలను దృష్టిలో వుంచుకొని దుస్తుల తయారీదారులు ఇటీవల కాలంలో చిన్నపిల్లలకు రెడీమేడ్ చీరలను తయారుచేసి మార్కెట్లో అందుబాటులోకి తెచ్చాయి. పెద్దవాళ్లు కట్టుకొనే చీరకు ఏ మాత్రం తీసిపోని రీతిలో చిన్నారులకు రెడీమేడ్ చీరలు వున్నాయి. మహిళలకు దొరికే అన్ని రకాల వర్క్ చీరలు పిల్లల కోసం అందిస్తున్నారు. కుందన్‌వర్క్, మిర్రర్‌వర్క్, త్రెడ్‌వర్క్ తదితర రకాల డిజైన్లు, వర్క్ చేసినవి పలు మోడల్స్‌లో లభ్యమౌతున్నాయి. తమ పిల్లలకు చీరను కట్టి ముస్తాబు చేయాలనుకొనే తల్లిదండ్రుల కోసం తయారుచేసినా రెడీమేడ్ చిన్న పిల్లల చీరలను కొనుగోలు చేసి ముచ్చట తీర్చుకోవచ్చు.

## వలస వెళ్లిన బుచ్చి తెలుగునేతలు

రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీలో నుంచి పలువురు నేతలు వలసలు పోతుండడం తెలిసిందే. పలు జిల్లాల్లోనూ టిడిపికి నాయకత్వ సమస్య ఏర్పడి వుంది. నెల్లూరు జిల్లాలోని బుచ్చి రెడ్డిపాళెం మండలంలోనూ తెలుగుదేశం పార్టీని ముందుకు నడిపించే నాయ

### పార్టీకి కష్టకాలం

కులు కరువయ్యారు. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో ప్రభుత్వ వైఫ ల్యాలను ప్రజలలోకి తీసుకెళ్లాల్సిన నాయకులు ఎవరికి వారు వివిధ వ్యాపారాల నిమిత్తం ఇతరప్రాంతాలకు వలస వెళ్లడంతో మండలంలో పార్టీకి నాయకత్వ సమస్య ఏర్పడింది. ప్రస్తు తం కన్వీనర్‌గా వున్న చీమల రమేష్ బాబు పార్టీని బలోపేతం చేసేందుకు కష్టపడుతున్నా ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆటంకాలు ఏర్పడుతున్నాయి. అధికా రంలో వున్నప్పుడు పార్టీని అడ్డం పెట్టు కొని డబ్బు సంపాదించిన నేతలు పార్టీ

తొరవ 14వ పేజీలో



ఎన్నికల ఫోటో గుర్తింపు కార్డులపై వివిధ రాజకీయ పక్షాలతో కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా రెవిన్యూ అధికారి జి.జయరామయ్య

## సంగంలో 'చిరు' ప్రకంపనలు

రాష్ట్ర రాజకీయాల్లోకి ప్రముఖ నటుడు చిరంజీవి రాక సంచలనం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. జిల్లా లోని పలు ప్రాంతాల్లో "చిరు" సందడి నెలకొనింది. సంగం మండలంలోనూ దీని ప్రభావం ఎక్కువగానే కన్పిస్తున్నది. ఇప్పటికే మండలంలోని పలు పార్టీల

### పార్టీ ప్రకటన కోసం ఎదురుచూపు

నేతలు చిరంజీవి పెట్టబోయే పార్టీలోకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేసుకొంటు న్నారు. దీని కోసం ముందుగా ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని జోరుగా నిర్వహి స్తున్నారు. చిరంజీవి పార్టీ ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు.

## దద్దరిల్లిన మండల సమావేశం

ఇందుకూరుపేట మండలంలో ఇటీవల జరిగిన మండల సర్వ సభ్య సమావేశం అరుపులు కేకలతో దద్ద రిల్లింది. కేంద్రంలోని యుపిఎ ప్రభు

తొరవ 14వ పేజీలో

# కామాక్షమ్మ సన్నిధిలో మందుబాబులు

పుణ్యక్షేత్రమైన జొన్నవాడ దేవ స్థానంలో పనిచేసే సిబ్బంది, పూజా రుల తీరు పట్ల ఇటీవల కాలంలో అనేక విమర్శలు వచ్చిన సంగతి తెలి సిందే. భక్తులు ఛీకొడుతున్నా వీరి వంకర బుద్ధి మారడం లేదు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న దేవస్థాన సిబ్బంది విధులకు త్రాగి వచ్చి ఇష్టాను సారంగా ప్రవర్తించడమే కాక ఆలయా నికి వచ్చే మహిళా భక్తుల పట్ల అస భ్యంగా ప్రవర్తించిన సంఘటన ఇటీవల చోటు చేసుకొంది. శుక్రవారం ప్రత్యేక పూజల కోసం దేవస్థానానికి వచ్చిన మహిళను ఆలయ సిబ్బంది ఒకరు మద్యం మత్తులో అసభ్యంగా ప్రవర్తించ డంతో తోటి భక్తులు అతనికి దేహశుద్ధి

### అపచారం... అపచారం...

చేశారు. గతంలోనూ ఎలక్ట్రికల్ విభా గంలో పని చేసే మరో వుద్యోగి త్రాగిన మైకంలో ఆలయ ఛైర్మన్, ఇఓల పైనే తిరగబడ్డాడు. ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్నా పట్టించుకొనే వారు లేకపోవడంతో సిబ్బంది భయం భక్తి లేకుండా బరి తెగించి ప్రవర్తిస్తు న్నారు. ఆ కామాక్షమ్మ తల్లే వీరి భరతం పట్టాలి.

## మత్స్యకారులకు సాయం అందజేత

కృష్ణపట్నం పోర్టు అభివృద్ధిలో భాగంగా ముత్తుకూరు మండలంలోని పలువురు మత్స్యకారులు జీవనోపాధిని కోల్పోయిన విషయం తెలిసిందే. మం డలంలోని ఆర్కాట్‌పాళెం, రామ్‌నగర్, ఈపూరు పట్టపుపాళెం, నేలటూరు,

తొరవ 14వ పేజీలో



నెల్లూరు నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ సిపిఎం నేతృత్వంలో జరుగుతున్న పాదయాత్రలో డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, జనార్దన్, మోహన్‌రావు, రమేష్ తదితరులు.



నెల్లూరు 46వ డివిజన్‌లో జరిగిన చిరంజీవి అభిమాన సంఘం సమావేశంలో మాట్లాడుతున్న మైనార్టీ నాయకుడు షమ్మి. వేదికపై కారంపూడి కృష్ణారెడ్డి, శ్రీహరి, మధు తదితరులున్నారు.

# రైతు ప్రాణం తీసిన నిర్లక్ష్యం!

అధికారుల నిర్లక్ష్యం ఓ రైతు ప్రాణాన్ని బలిగొన్న సంఘటన కలువాయిలో జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం రైతులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని, వారిని అన్ని విధాల ఆదుకొంటామని పదే పదే చెప్తున్నా అధికారుల తీరు కారణంగా రైతులు బలవన్మరణానికి పాల్పడాల్సిన దుస్థితి నెలకొనింది. గత అక్టోబర్‌లో కురిసిన అకాల వర్షాల కారణంగా కలువాయి మండ లంలో పంట నీట మునిగి పలువురు రైతులు ఆర్థికంగా చితికిపోయారు. రైతు లను ఆదుకొనేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన నష్టపరిహారం చెల్లించేం దుకు రంగం సిద్ధం చేసింది. అయితే సంవత్సరం గడుస్తున్నా ప్రభుత్వం

### ఉద్యానవన శాఖాధికారులే బాధ్యులు

చెల్లించే పరిహారం అందక, అప్పులు పెరిగిపోయి కలువాయికి చెందిన రైతు భోగ్యం కొండయ్య పురుగుల మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడాడు. దీంతో కలవరపడిన జిల్లా వుద్యానవన శాఖాధి కారులు నిద్ర మేల్కొని హడావిడిగా మండలంలో మిగతా రైతులకు పరిహా రాన్ని అందించారు. రైతు ప్రాణం పోతే తప్ప అధికారులు చలించేటట్లు లేరు. ఎంత దారుణమైన పరిస్థితి ఇది.



నాటక రంగంలో విశిష్ట సేవలకుగాను నెల్లూరీయుడు పొన్నాల రామసుబ్బారెడ్డిని ప్రతిభా పురస్కారంతో సన్మానిస్తున్న శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ఆవుల మంజులత, టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి.

## దేనికి హామీ... ఉపాధికా? అవినీతికా?

కూలీలను ఆదుకొనేందుకు, వారికి జీవనభృతి కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధిహామి పథకం ఉదయగిరి నియోజకవర్గంలోని మర్రిపాడు మండలంలో ప్రక్కదారి పడుతోంది. ఈ పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించినా వాటిని వుప యోగంలోకి తేవడంలో ఇందిరాక్రాంతి పథం సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుం డడం పేదలకు కష్టాన్ని మిగిల్చింది. సన్న, చిన్నకారు రైతులు తమ భూముల్లో మరమ్మత్తులు చేసుకొనేందుకు ఒక్కో గ్రామానికి లక్షలాది రూపాయలు కేటా

### మర్రిపాడులో ప్రక్క త్రోవ పట్టిన పథకం

యించినా ఇప్పటి వరకు ఎక్కడా పనులు ప్రారంభం కాలేదు. ఐకేపి సిబ్బంది చుట్టూ రోజుల తరబడి తిరుగుతున్నా మోక్షం కలగలేదని రైతులు, కూలీలు వాపోతున్నారు. వేలాది మంది వలస వెళ్లే నియోజకవర్గంగా పేరు గాంచిన ఉదయగిరిలోని మర్రిపాడు మండలం లోనే ఉపాధి హామి పనులు ఇంత అధ్వా న్నంగా జరగడం బాధాకరం. ఉన్నతాధి కారులు దీంట్లో జోక్యం చేసుకోవాలి.

# ప్రత్యేక ఆర్థిక మండళ్లు ఎవరిని ఉద్ధరించడానికి?

**జిల్లాలోని కృష్ణపట్నం, తడ, నాయుడుపేట, చిల్లకూరు, కొడవలూరు మండలాల్లో ప్రత్యేక ఆర్థిక మండళ్ల పేరిట వేలాది ఎకరాల భూములను ప్రభుత్వం సేకరించింది. కొన్ని చోట్ల ప్రభుత్వ అధికారులే రౌడీలుగా వ్యవహరించి భూములను బలవంతంగా లాక్కున్నారు. సేకరించిన చోటిలో వ్యవసాయం చేసే భూములు ఎక్కువగా వుండడం వల్ల జిల్లాలో ఈ యేడాది వరి ఉత్పత్తి బాగా పడిపోయింది. ఇది ఆందోళన కలిగించే విషయం.**



మేనకూరులో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆర్థిక మండలి తాలుకు బోర్డు.



నెల్లూరు టౌన్‌హాల్‌లో జరిగిన ప్రత్యేక ఆర్థిక మండళ్ల వ్యతిరేక ఐక్య వేదిక సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ చక్రపాణి. వేదికపై డాక్టర్ విజయకుమార్, జి.సుబ్బయ్య, వేణుగోపాల్ వున్నారు.

జిల్లాలో ఏర్పాటైన, ఏర్పాటు కానున్న ప్రత్యేక ఆర్థిక మండళ్ల(ఎస్ఇజెడ్)కు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించేందుకు ప్రజా సంఘాలు తీవ్రస్థాయిలో సన్నాహాలు చేస్తున్నాయి. ప్రత్యేక ఆర్థిక మండళ్లకు మాగాణి భూములు వేలాది ఎకరాలు కేటాయించడం జరిగింది. ప్రజలు, రైతుల నుంచి ఆర్థిక మండళ్లకు సేకరించిన భూములకు సరైన నష్టపరిహారం చెల్లించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాల నాయకులు వివిధ రూపాలలో ఆందోళనలు కూడా చేశారు. ప్రత్యేక ఆర్థిక మండళ్ల ఏర్పాటు ముసుగులో విదేశీ కంపెనీలు, సంస్థలకు ప్రజల భూములను ప్రభుత్వం ధారాదత్తం చేస్తుందన్నది ప్రధాన ఆరోపణగా వినిపిస్తుంది. జిల్లాలో ప్రస్తుతం తడ మండలం మాంబట్టు వద్ద అపాచీ కంపెనీ ఆధ్వర్యంలో బూట్ల తయారీ పరిశ్రమ ఏర్పాటు కాగా, చిల్లకూరు మండలం చింతవరం గ్రామ సమీపంలో మాస్ హోల్డింగ్స్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో టెక్స్‌టైల్ పార్కు నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఒక్క అపాచీ బూట్ల తయారీ పరిశ్రమకు ప్రభుత్వ భూములకు కేటాయించగా మిగిలిన పరిశ్రమల ఏర్పాటుకు ప్రజలు, రైతుల నుంచి మాగాణి భూముల్ని సేకరించారు అధికారులు.

జిల్లాలో ప్రత్యేక ఆర్థిక మండళ్ల ఏర్పాటుతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఒక ప్రక్క ప్రభుత్వం ప్రకటించింది. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే విషయం ప్రక్కన పెడితే పరిశ్రమల ఏర్పాటు కారణంగా ప్రజలు జీవించే హక్కును ప్రభుత్వం కాలరాసేందుకు ప్రయత్నిస్తుందని కొందరు మేధావుల అభిప్రాయం. ప్రత్యేక ఆర్థిక మండళ్ల ఏర్పాటు చేసే సమీప ప్రాంతాల ప్రజలు అభిప్రాయాలను తెలుసుకోకుండా ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏకపక్షం నిర్ణయం తీసుకొని భూసేకరణకు పరుగులు తీస్తున్నారు.

యువతీ, యువకులకు పరిశ్రమలలో ఉద్యోగాలు, భూములు కోల్పోతున్న వారికి అధికంగా నష్టపరిహారం మంజూరు చేయిస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల్లో ఆశలు రేకెత్తిస్తున్నారు. దీంతో ఆశలు పెంచుకున్న ప్రజలు తీరా నష్టపరిహారం తీసుకొనే సమయంలో అవాక్కవుతున్నారు. నష్టపరిహారం ఇచ్చే సమయంలో తొలుత ప్రకటించిన దానికంటే తక్కువ ఇవ్వజూపడంతో అధికారుల వైఖరిని తప్పుబట్టడంతో పాటు ప్రజా ప్రతినిధులపై అగ్రహావేశాలు వ్యక్తం చేసిన సంఘటనలు కోకొల్లలున్నాయి. నష్టపరిహారం ఇచ్చినంత తీసుకోకుంటే బలవంతంగా గ్రామాలను, భూముల్ని స్వాధీనం చేసుకోవాల్సి వుంటుందంటూ హెచ్చరికలు చేస్తున్నారు. ఈ హెచ్చరికలతో తీవ్రకలత చెందిన ప్రజలు తమకు న్యాయం చేయాలంటు జిల్లా స్థాయి అధికారులకు విన్నవించినా కూడా పట్టించుకున్న దిక్కులేదు. ప్రత్యేక ఆర్థిక మండళ్ల ఏర్పాటుకోసం భూములు కోల్పోయిన ప్రజలు, రైతుల్ని ఒక వేదికపైకి చేర్చి ఆందోళన చేయాలన్న సంకల్పంతో ఆర్థిక మండళ్ల వ్యతిరేక కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేదిన నగరంలోని టౌన్ హాలులో పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో పాల్గొన్న వక్తలందరూ కూడా ప్రత్యేక ఆర్థిక మండళ్ల ఏర్పాటుకు వ్యతిరేకంగా జరిగే కార్యక్రమాలలో పాల్గొనాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.

చెరువులు, బావులు, సోమశిల, కండలేరు రిజర్వాయర్‌ల క్రింద వరి పంట అధికంగా వేయడం వల్ల నెల్లూరు జిల్లా అన్నపూర్ణగా ప్రసిద్ధిగాంచింది. జిల్లాలోని రైతాంగం, రైతుకూలీలు తమ బ్రతుకు బండిని ఒక మేర ప్రశాంతంగా లాగేస్తున్నారు. సముద్రాన్ని నమ్ముకొని జీవిస్తున్న తీరప్రాంత మత్స్యకారులు మత్స్య సంపద సేకరించి జీవిస్తున్నారు. మూడవ అతిపెద్ద వృత్తిగా చేనేత వృత్తి కొనసాగుతుంది. ఇలాంటి జిల్లాలో నేటి పాలకులు అభివృద్ధి పేరుతో తీసుకొచ్చిన ప్రత్యేక ఆర్థిక మండళ్ల చక్రబంధంలో ప్రజలు చిక్కి విలవిల్లాడుతున్నారు. ప్రధానంగా దళిత, గిరిజన, బలహీన వర్గాల ప్రజలు చిన్న, సన్నకారు రైతులు బలైపోతున్నారు.

ఇప్పటికే జిల్లాలో కృష్ణపట్నం, తడ, నాయుడుపేట, చిల్లకూరు, కొడవలూరు మండలాల్లో ప్రత్యేక ఆర్థిక మండళ్ల ప్రారంభమైనాయి. అనంతపురం జిల్లా ఓబుళాపురం ఇనుప గనుల నుంచి ఇనుప ఖనిజం కృష్ణపట్నం పోర్టు ద్వారా ఎగుమతి జరుగుతుంది. ఈ పోర్టుని యూపీఏ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ గత నెల 17న ప్రారంభించి జాతికి అంకితం చేయడం జరిగింది. ఇదే ప్రాంతంలో రిలయన్స్ కంపెనీ నాలుగు వేల మెగావాట్ల పవర్ ప్లాంటు, మరో తోళ్లపరిశ్రమ నెలకొల్పేందుకు భూసేకరణ కూడా పూర్తిగా చేశారు అధికారులు. ఇప్పటికే జిల్లాలో వరిసాగు విస్తీర్ణం దాదాపు 20 వేల ఎకరాలకు పైగా తగ్గిపోయింది. వేరుశెనగ, చెరకు, పండ్లతోటలకు నీరు లేక వాటి మీద ఆధారపడి జీవించే కుటుంబాలు పనులు లేక వలసలు పోతున్నాయి. వచ్చిన అరకొర నష్టపరిహారంతో ప్రజలు కాలక్షేపం చేస్తూ ఏంచేయాలో దిక్కుతోచక దిక్కులు చూస్తు జీవిస్తున్నారు. ప్రత్యేక ఆర్థిక మండళ్ళ ద్వారా ఏర్పాటు చేసిన పరిశ్రమలలో రోజుకు 10 నుంచి 12 గంటలు పని చేయాల్సి వుంటుంది. సెలవులు చాలా తక్కువగా వుంటాయి. అపాచీ బూట్ల తయారీ కంపెనీలో, అంబేద్కర్ జయంతికి సెలవు ప్రకటించాలని కార్మికులు కోరారు. అయినా కూడా కంపెనీ యాజమాన్యం సెలవు ప్రకటించ లేదు. సెలవు ప్రకటించాలని డిమాండ్ చేసిన ముఖ్య కార్మికులను సస్పెండ్ కూడా చేయడం జరిగింది. ఓబుళాపురం నుంచి కృష్ణపట్నంకు ఇనుప ఖనిజాన్ని తీసుకొచ్చే లారీల క్రింద నలిగి దాదాపు 150 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఇనుప ఖనిజం ధూళితో పంట పొలాలకు నష్టం, ప్రజలకు శ్వాసకోశ వ్యాధులు సంక్రమిస్తున్నాయి. ఈ వ్యాధుల నుంచి బయట పడేందుకు వేలాది రూపాయలు ఖర్చు పెట్టుకోవాల్సిన పరిస్థితి ప్రజలకు ఏర్పడింది.

ప్రత్యేక ఆర్థిక మండళ్ళ ఏర్పాటుకు భూసేకరణ కార్యక్రమం కూడా చట్టబద్ధంగా చేయలేదన్న ఆరోపణలు అధికారులు ఎదుర్కొంటున్నారు. భూసేకరణ చట్టం 1894 ప్రకారం భూసేకరణ జరుపుతున్నామని తరచూ అధికారులు ప్రకటనలు గుప్పిస్తుంటారు. ఈ చట్టంలోనే ప్రజల హక్కులను పూర్తిగా ప్రభుత్వం కాలరాసింది. నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి పునరావాసం కల్పించిన తర్వాతనే భూముల్ని, గ్రామాలను స్వాధీనం

కొరవ 14వ పేజీలో

## ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ప్రత్యేక ఆర్థిక మండళ్ళను ఏర్పాటు చేయాలి. బహుళజాతి సంస్థలకు ప్రజల భూముల్ని ధారాదత్తం చేయడం వల్ల భవిష్యత్‌లో ఆహార పదార్థాలకు తీవ్ర



కొరత ఏర్పడే ప్రమాదం వుంటుంది. ఎస్ఇజెడ్‌ల పేరుతో భూములతో పాటు గ్రామాలను కూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రజలను వలసబాట పట్టించడం సమంజసం కాదు.

*డాక్టర్ జి.విజయ్‌కుమార్*
*జన విజ్ఞాన వేదిక.*

## జిల్లాపై ప్రభావం వుంటుంది

జిల్లాలో ఏర్పాటవుతున్న ప్రత్యేక ఆర్థిక మండళ్ల ప్రభావం తప్పని సరిగా ప్రజలపై పడుతుంది. మాగాణి భూములన్ని పరిశ్రమలకు కేటాయించడంతో ఆహార ఉత్పత్తి ఇప్పటికే బాగా



తగ్గిపోయింది. అభివృద్ధి కోసం ప్రత్యేక ఆర్థిక మండళ్లు అని చెప్పే ప్రభుత్వ మాటలు పచ్చిమోసం. వీటి ఏర్పాటు వల్ల స్వేచ్ఛ, సంస్కృతి, జీవన విధానానికి తీవ్రనష్టం వాటిల్లే ప్రమాదం వుంటుంది.

*జి.సుబ్బయ్య,*
*కన్వీనర్, ఎస్ఇజెడ్ వ్యతిరేక ఐక్య వేదిక.*

MBBS., 24 లక్షలకే! 5 సం॥లు వాయిదాలలో
BDS., 7.5 లక్షలకే! 4 సం॥లు వాయిదాలలో
B.Tech., No Donations Rs. 35,200/ Per year
MCA, MBA Rs. 20, 000 / Per Sem
తమిళనాడు, ఆంధ్రలో ప్రఖ్యాత గాంచిన ఇంజనీరింగ్, మెడికల్, డెంటల్ కాలేజీల నందు అతి తక్కువ ప్యాకేజీస్‌తో అడ్మిషన్స్
CARE EDUCATIONAL CONSULTANCY
92464 28028
92464 88688
VRC CENTRE, NELLORE

### నమ్మకమైన సాంకేతిక విద్యకు

# బ్రహ్మయ్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్!

**" గ్రామీణ ప్రాంతమైన నార్తురాజుపాళెంలో నెలకొల్పిన ఈ ఇంజనీరింగ్ కాలేజిలో అత్యాధునిక వసతి సౌకర్యాలు, క్వాలిఫైడ్ సిబ్బంది, ఇంగ్లీషు ల్యాబ్, 24గంటల పాటు ఇంటర్‌నెట్ సౌకర్యం, అత్యాధునిక లైబ్రరీ అందుబాటులో వున్నాయి. "**

ఇంజనీరింగ్ కోర్సులకు వున్న డిమాండ్‌ను, కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు లభిస్తున్న ఉద్యోవకాశాలను దృష్టిలో వుంచుకొని ఇటీవల కాలంలో ఇంజనీరింగ్ చదివే వారి సంఖ్య ఎక్కువైందనే చెప్పాలి. ఎక్కడ చూసినా పుట్టగొడుగుల్లా ఇంజనీరింగ్ కాలేజీలు వెలుస్తున్నాయి. అయితే వీటిలో కొన్ని ఇంజనీరింగ్ కళాశాలలు మాత్రమే మంచి విద్యను అందిస్తున్నాయి. విద్యార్థులకు చక్కని విద్యను అందించాలన్న సదుద్దేశ్యంతో కొడవలూరు మండలం, నార్త్ రాజుపాళెంలో ఏర్పాటైనదే బ్రహ్మయ్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్. అత్యాధునిక వసతి సౌకర్యాలతో, క్వాలిఫైడ్ బోధనా సిబ్బందితో అన్ని రకాలుగా చక్కని ఇంజనీరింగ్ కళాశాలగా రూపుదిద్దుకొంది బ్రహ్మయ్య ఇంజనీరింగ్ కాలేజ్. విద్యార్థులకు ఆయా సబ్జెక్టులలో విస్తృత సమాచారం అందుబాటులో వుంచేందుకుగాను ఇంటర్‌నెట్ సౌకర్యాన్ని 24 గంటలపాటు అందజేస్తున్నారు. భవిష్యత్‌లో వున్నత స్థానాలు పొందేందుకు అవసరమైన కమ్యూనికేషన్ స్కిల్స్‌ను డెవలప్ పెంచేందుకు ఇంగ్లీష్ ల్యాబ్‌ను, కెరీర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాములు ఈ కాలేజ్‌లో విద్యార్థుల కోసం అందిస్తున్నారు. అధునాతన లైబ్రరీని ఏర్పాటు చేసి ఆరు వేలకుపైగా వివిధ రకాల ఇంజనీరింగ్ పుస్తకాలను అందుబాటులో వుంచింది యాజమాన్యం. కళాశాలలో చేరే యువతీ యువకుల కోసం వేరువేరుగా హాస్టల్ వసతిని, బస్సు సౌకర్యాన్ని కల్పించారు. ఈ కళాశాల ఏర్పాటు సందర్భంగా ఛైర్మన్ గిలకా బ్రహ్మయ్య మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యను గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులకు అందుబాటులోకి తేవాలన్న వుద్దేశ్యంతో ఈ కళాశాలను స్థాపించినట్లు తెలిపారు. తమకు సూళ్ళూరుపేటలో గోకులకృష్ణ ఇంజనీరింగ్ కళాశాల, మిర్యాలగూడలో నాగార్జున ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలు వుండగా ఇది మూడవదన్నారు. 240 సీట్లతో ఇసిఇ, సిఎస్ఇ, ఐటి, ఇఇఇ కోర్సులను అందిస్తున్నట్లు చెప్పారు.



ఇంజనీరింగ్ కాలేజి సముదాయం.



కాలేజిలో అత్యాధునిక ల్యాబ్.

### మధురగాయకుడు మహమ్మద్ రఫీకి

# గానంతో నీరాజనం యాదే రఫీ కార్యక్రమం!

నా మది నిన్ను పిలిచింది గానమై... వేణు గానమై, హసీనా ఓ హసీనా... ఈ పాటలు వింటుంటే ఓ ప్రత్యేక స్వరం తన గానామృతంతో సంగీతాభిమానులను ఓలలాడిస్తుంది. ఈ గళం మరెవరిదో చెప్పనవసరం లేదు. ప్రఖ్యాత సినీ గాయకులు పద్మశ్రీ మహమ్మద్ రఫీ కళ్ళ ముందు మెదలుతారు. అటు హిందీ సినీ ప్రపంచంలో తన సుస్వర గానంతోపాటుగా ఇటు తెలుగు సినీలోకంలోనూ మధురాతి మధురమైన పాటలను పాడి కొన్ని లక్షల మంది అభిమానులను సంపాదించుకొన్నారు రఫీ. హిందీలో బదన్ పె సితారే (ప్రిన్స్), ఓ దునియాకే రఖ్‌వాలే, మేరే మితువా, కుహు కుహు బోలే కోయలియా లాంటి జనరంజక గీతాలతోపాటు తెలుగులో ఎంతవారు గాని (భలే తమ్ముడు) తదితర ఎన్నో ఆణిముత్యాల్లాంటి పాటలను రఫీ ఆలపించి ఏళ్ల గడుస్తున్నా అప్పటికీ ఇప్పటికీ ఆ పాత మధురాలుగా సంగీతాభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలబడిపోయాయి. అలాంటి అమర గాయకుడు మహమ్మద్ రఫీ 28వ వర్ధంతిని పురస్కరించుకొని నెల్లూరులోని మహమ్మద్ రఫీ కల్చరల్ అకాడమి "యాదే రఫీ" పేరుతో మ్యూజికల్ నైట్‌ను గత 15 సంవత్సరాలుగా నిర్వహిస్తూ సింహపురి సంగీతాభిమానులను రఫీ గీతాలతో ఓలలాడిస్తున్నారు. రఫీ కల్చరల్ అకాడమి అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్ కృషి, పట్టుదల ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో ఎంతో వుంది. క్రమం తప్పకుండా ఒక కార్యక్రమాన్ని అందులోనూ సంగీత విభావరిని ప్రతి యేటా నిర్వహించడం అనేది ఆషామాషీ వ్యవహారం కాదు. కేవలం మహమ్మద్ రఫీ మీద తనకున్న అభిమానంతో 1993వ సంవత్సరం నుంచి ఈ కల్చరల్ అకాడమిని స్థాపించి మధ్యలో ఒక్క ఏడాది మినహాయించి మిగతా అన్ని సంవత్సరాలలో ఈ సంగీత కార్యక్రమాన్ని మిత్రుల సహాయ సహకారాలతో నిర్వహించడం జాకీర్‌కు రఫీ మీద ఉన్న అభిమానాన్ని, దీక్షాదక్షతలను తెలియజేస్తుంది. యాదే రఫీ కార్యక్రమాన్ని మొదట్లో జెండావీధి ప్రాంతానికి మాత్రమే పరిమితం చేసినా దీనికి నగర ప్రజల నుంచి వస్తున్న ఆదరాభిమానాలను చూసి కస్తూరిబా కళాక్షేత్రానికి మార్చారు. ప్రతి సంవత్సరం అదే ప్రదేశంలో దీనిని నిర్వహిస్తుండడం గమనార్హం. ఈ సంగీత విభావరిలో దుబాయ్‌కి చెందిన ప్రఖ్యాత గాయకులు ఎహతెషామ్, దీపాధర్‌వతోపాటు స్థానిక గాయకులు సుజాత, శిరీష, గౌస్‌బాషా, అస్లం, ఇబ్రహీం, బాషా, షకీలా తదితర గాయనీ గాయకులు విచ్చేసి తమ గానంతో రఫీ హిందీలో లతామంగేష్కర్, ఆశాభోంస్లే, గీతాదత్, మహమూద్‌లతో కలసి పాడిన పాటలు; తెలుగులో పి.సుశీల, ఎస్.జానకిలతో కలసి ఆలపించిన గీతాలను ఈ సందర్భంగా పాడి సంగీత ప్రియులను అలరించే కార్యక్రమం ఆగష్టు 9న కస్తూరిబా కళాక్షేత్రంలో జరగనుంది. సంగీత అభిమానులందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయాలని జాకీర్ హుస్సేన్ కోరుతున్నారు.

**రఫీ కల్చరల్ అకాడమీ జెండావీధిలో నిర్వహిస్తుండిన 'యాదే రఫీ' కార్యక్రమానికి మంచి ఆదరణ లభిస్తుండడంతో వేదిక కస్తూరిబా కళాక్షేత్రానికి మారింది. 15ఏళ్లుగా ఈ సంగీత విభావరిని లాభాపేక్ష లేకుండా నిర్వహిస్తున్న జకీర్ అభినందనీయుడు.**




గతంలో జరిగిన యాదేరఫీ కార్యక్రమంలో గాయకులను సత్కరిస్తున్న అప్పటి కలెక్టర్ రవిచంద్ర, కార్యక్రమ నిర్వాహకుడు జకీర్.




నెల్లూరు జెండావీధి ఉర్దూ స్కూల్‌లో రక్తదానం చేస్తున్న మహమ్మద్ రఫీ అభిమానులు.

Registered : RN 1156 / 57 No. PLG / NL / 9 - 8 / 06


# మేయర్‌పై అవిశ్వాస తీర్మానం!

నెల్లూరు మేయర్ శ్రీమతి పులిమి శైలజ మీద అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించడానికి సన్నాహాలు మొదలు పెట్టాడు ఎమ్మెల్యే ఆనం వివేకానంద రెడ్డి. ఆమెను ప్రభుత్వ ఉత్తర్వు ద్వారా తొలగించడానికి చేసిన ప్రయత్నం హైకోర్టు కేసుగా మారి పోవడంతో, రాజకీయంగా తన సత్తా చూపడానికి సిద్ధమౌతున్నారాయన. హైకోర్టులో కేసు వాయిదా పడుతూ వస్తున్నది. తాజాగా ఆగస్టు 19వ తేదీకి వాయిదా పడింది. అప్పుడైనా ఆ విచారణ వెంటనే జరుగుతుందన్న నమ్మకం కల్గడం

## ఏర్పాట్లలో ఎమ్మెల్యే వివేకా

లేదు. మేయర్‌కు ప్రతి వాదులుగా తొమ్మిది మంది కాంగ్రెస్ కార్పొరేటర్లు కేసులో వచ్చి కలిశారు. ప్రభుత్వ పక్ష వాదనలు ఇంకా జరగలేదు. అందువల్ల ఈ కేసు ఎప్పటికి ఒగతెగుతుందో ఎవరూ చెప్పలేని పరిస్థితి.

మునిసిపల్ చట్టం ప్రకారం మేయర్, ఉప మేయర్‌ల మీద, వారి పదవీ కాలం మూడు సంవత్సరాలు ముగియగానే అవిశ్వాసం ప్రతిపాదించ వచ్చు. ఆ గడువు అక్టోబర్‌లో వస్తున్నది. అయితే అవిశ్వాస తీర్మానానికి మొత్తం బలంలో మూడింట రెండు వంతుల మెజార్టీ కావాలి. 50 మంది కార్పొరేటర్లు, ముగ్గురు ఎమ్మెల్యేలు, ఒక ఎమ్పీ, ముగ్గురు ఎమ్మెల్సీలు కార్పొరేషన్‌లో సభ్యులుగా వున్నారు. కనీసం 34 మంది సభ్యులు సహకరిస్తే తప్ప అవిశ్వాసం ఆమోదం చెందదు. కాంగ్రెస్‌కు వున్నది కేవలం 18 మంది కార్పొరేటర్లు మాత్రమే. ఎమ్మెల్యేలు, ఎమ్పీ, ఎమ్మెల్సీల బలం కలిపినా ఆ సంఖ్య చాలదు. అందువల్ల ఐదుగురు స్వతంత్రులు, ఇద్దరు బిజెపి కార్పొరేటర్లతో పాటు, ఏడుగురు టిడిపి కార్పొరేటర్లను మచ్చిక చేసుకొంటున్నాడు వివేకానంద రెడ్డి.

బిజెపి పేరుకు జాతీయ పార్టీ అనే కానీ, నెల్లూరు జిల్లా వరకు అది స్థానిక పార్టీకంటే హీనం. మునిసిపల్ కార్పొరేటర్ల మీద పార్టీకి ఎటువంటి అదుపూ లేదు. వారికున్న ఇద్దరు కార్పొరేటర్లు కాంగ్రెస్‌తో కలిసి మెలిసి తిరుగుతూ, మునిసిపల్ కాంట్రాక్టులను పంచుకొంటూ వున్నారు. అందువల్ల వారిని తన బలంగా మలుచుకోవడం ఎమ్మెల్యే వివేకానందరెడ్డికి చిటికెలో పని.

అయితే తెలుగుదేశం నుంచి ఏడుగురు కార్పొరేటర్లు ఆయన ప్రక్కన చేరి పోవడమే విచిత్రమైన విషయం. టౌన్ తెలుగుదేశం నేత ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి ఈ ఫిరాయింపులకు నేతృత్వం వహిస్తున్నారని వినికిడి.

తొరవ 14వ పేజీలో

## నివాళి



శ్రీమతి వంగపాటి సుబ్బమ్మ గారు

అమ్మ.. ఎవరికైనా అమ్మే!
సోదరుడి వంటి స్నేహితుడు
నువు కన్న మా నాగేశ్వరరావు!!
కాబట్టి నువు మాకూ అమ్మవేనమ్మా!

అమ్మా.. నువు దూరమై వాడికే కాదు...
మాకూ విషాదాన్ని మిగిల్చావు..
నీవులేని లోటు తీర్చలేనిది.

అయినా నీ జ్ఞాపకాల స్మృతి
మా గుండెల్లోనే ఉంది.
దిగంతాల నుంచి దీవించమ్మా!!

అమ్మ ఆత్మకు శాంతి చేకూర్చాలని..
నాగేశ్వరరావుకు ఓదార్పునివ్వాలని ఆ దేవుణ్ని కోరుతూ..

ఇట్లు
కె. శివరామకృష్ణ

## ద్వితీయ వర్ధంతి



శ్రీ కాటంరెడ్డి సుబ్బారెడ్డి గారు

శ్రీ కాటంరెడ్డి సుబ్బారెడ్డి గారి
ద్వితీయ వర్ధంతి (11-08-2008)
సందర్భంగా వారిని స్మరించుకొంటూ...

కుటుంబసభ్యులు
చెన్నై

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.